# ఇలాగే జరిగింది!

"విరా ఫ్రండు విమల వచ్చిందట___"

హిమబిందు ఆనందానికి మేరలేదు. విమలా తనూ ఇంటర్‌లో క్లాస్‌మేట్స్. చక్కని స్నేహితులు. తను ఎమ్మే ప్రీవియస్‌లో ఉండి కాని, విమల పెళ్ళి చేసేసుకుని అమ్మకూడా ఐపోయింది. విమల పెళ్ళిలో తనూ స్నేహితులూ ఎంత అల్లరి చేశారని!

పెళ్ళయ్యాక విమలని చూడడమే కుదరలేదు.

ఏవో పండగలకని ఒకటి రెండుసార్లు పతీసమేతంగా వచ్చింది కానీ పక్కనే శ్రీవారు! ఇంకేం మాట్లాడడం?

విమల ఎన్ని విశేషాలు చెబుతుందో?

ఆ మహానుభావుడికి విమలంటే ఎంత ప్రేమో కాని పురిటికయినా పుట్టింటికి పంపలేదు.

"ఒక్కత్తే వచ్చిందా?"

"ఊఁ. నువ్వు వెడితే వొట్టి చేతులతో వెళ్ళకు. ఏ బిస్కట్ పాకెట్టో పట్టుకు మరీ వెళ్ళు" అంది అమ్మ.

లేడికి లేచిందే ప్రయాణమన్నట్లు పరుగెత్తింది హిమబిందు. చకచక చీర మార్చేసుకుని, ఎండ సంగతి కూడా మరచిపోయి, వీధిలో పడింది.

హిమబిందుకి చాలా ఉత్సాహంగా ఉంది. విమలని, వైవాహిక జీవితం గురించి చెప్పమనాలి. అన్నట్లు, పెళ్ళయి పిల్లలు పుట్టాక ఆడదాని అందం తరిగిపోతుందంటారు. ఔనో కాదో విమలను చూసి తేల్చుకోవాలి. గేటు తోసుకుని లోపలకు అడుగుపెట్టేసరికే కనిపించింది విమల, వరండాలో.

"విమ్మూ!" కాలేజీ పిలుపు అప్రయత్నంగా బయటపడింది.

"బిందీ!" కాగితాలు పక్కన పెట్టేసి ఎదురువచ్చి బదులు పలికింది.

ఒక్కసారి ఇద్దరూ పసిపిల్లల్లా నవ్వేసుకున్నారు.

హిమబిందు హాయిగా ఊపిరి పీల్చుకుని, "అమ్మయ్య! నువ్వు మారనల్లే! పెళ్ళయి, పిల్లలు పుట్టాక ఆడవాళ్ళెంతో మారిపోతారని నలుగురూ అంటూంటే హడలి చచ్చేదాన్ని. సరేకాని, ఆ కాగితాలేమిటి? ప్రేమలేఖలే? శ్రీవారికే? ఇంతకీ నువ్వొచ్చిం దెప్పుడు?" గుక్కతిప్పుకోకుండా ప్రశ్నలు వర్షం కురిపించింది.

"ఆ కాగితాలు, ప్రేమలేఖలు కావు. ఉద్యోగానికి దరఖాస్తులు."

"ఏయ్ విమ్మూ! అబద్ధమాడకు. ఆడపిల్లలు పుట్టగలరు."

"ఇంక ఆ భాగ్యంలేదు." ఒక్కసారిగా విమల వైఖరి మారిపోయింది.

హిమబిందుకి ఆశ్చర్యం వేసింది.

అంటే? ఒక్క అమ్మాయితోనే సరిపెట్టేద్దా మనుకున్నారా నువ్వూ మీ శ్రీవారూ? కంగ్రాట్స్. మీరు నిజమయిన దేశ సేవకులు. ఈ యేటి పద్మశ్రీ మీకే!"

"అది కాదు." గద్గదికంగా అంది విమల.

తెల్లబోయింది హిమబిందు విమల కన్నీటిని చూసి.

"మేము దూరమయ్యాం. శాశ్వతంగా."

"విమలా!" అరిచింది హిమబిందు. "ఏం జరిగింది?"

విమల మౌనంగా మిగిలిపోయింది.

"పెళ్ళిలో మీ శ్రీవారిని చూసి మంచి మనిషనే అనుకున్నాను."

"వారు మనిషికారు. దేముడే. మంచి దేముడు."

"మరి? కాపురంలో కలతలు తెచ్చుకున్నావా?"

"ఎక్కువ చదువుకోకపోయినా మూర్ఖురాలిని కాను. ఐనా, ఎవరూ చేజేతులా స్వర్గంలాటి జీవితాన్ని చెడగొట్టుకోరు."

"మరి ఏమైంది? మూడు ముళ్లూ వేసి మూడేళ్ళయినా కాలేదు. ఇంతలోనే ఇలా ఎందుకయింది?" ఆత్రుతగా అడిగింది హిమబిందు.

"ఒకరికి చెప్పుకోదగ్గ విషయంకాదు. కాని....కాని నీకు చెబుతాను. ఎందుకో నాకు తెలియదు. నీకు నిజం చెప్పాలనే అనిపిస్తూంది. రహస్యాన్ని పదిలంగా దాచుతావుకదూ?"

"నేను నీ స్నేహితురాలిని విమలా!"

* * *

"నేను చేయని నేరానికి నాకు శిక్ష పడింది. నా బతుకు శాశ్వతంగా ముక్కలయింది. ఈ ముక్కలు ఇక ఎన్నటికీ అతకవు" కన్నీటితో ప్రారంభించింది విమల.

"వారికి నేనంటే ప్రేమ నన్ను విడచి ఆఫీసుకి వెళ్ళడమే కష్టంగా తోచేది వారికి. నాకూ అంతే. వారు లేకపోతే ప్రపంచమే లేనట్లు అనిపించేది. చిన్న ఇల్లు, మా ఇద్దరికోసమే అన్నట్లు ప్రత్యేకంగా.

వారిని గేటువరకూ సాగనంపి, మలుపు తిరిగేవరకూ రోడ్డుమీదే నిలబడేదాన్ని. వారు వచ్చేవేళకు గేటువద్దనే నిలుచుని ఎదురుచూసేదాన్ని. ఆ క్షణాలలో ధ్యాసంతా వారిమీదే. వారి ఊహాలలోపడి ప్రపంచాన్నే మరచిపోయేదాన్ని. అది ఎప్పుడూ అనర్థమే అని తెలుసుకోలేకపోయాను.

ఒకనాడు, మా ఇంట్లోకి ఉత్తరం వచ్చి పడింది. ఏమిటో అని చూశాను.

ప్రేమలేఖ!

కొంచం కాలంలోనే ఆ పిరికివాదెవడో తేలిపోయాడు.

మా ఇంటి ఎదురుగా ఒక చిన్న ఇల్లు. వీధిగదిలో ఒక మృగం.

వాడే రాశాడు.

వెర్రిగొల్లాడిలా వెడల్పు చెంపలూ. జులపాల జుట్టూ. దోసెల పెనాలంతేసి కళ్ళద్దాలు. అర్థంపర్థంలేని రంగులగుడ్డలు. హఠాత్తుగా చూస్తే మనిషో మృగమో తెలియనివ్వని రూపం. ఖడ్గమృగానికి వారసత్వం పుణికిపుచ్చుకున్నవాడు. ఆ రూపం, వేషం . బుద్ధికూడా వక్రమే!

ఎంచెయ్యాలి?

వీడు వెకిలివేషాలు వేస్తున్నాడు. వెర్రి చేష్టలు వొలకబోస్తున్నాడు. ఒంటరిగా ఉన్నప్పుడు ఇంటిముందు తచ్చాడుతున్నాడు.

ఆ దుమ్మలగొండు, నేను వలచి వాళ్లో పడతానేమో అని ఆశతో వలలు విసురుతోంది.

వారికి చెప్తే?

అనవసరంగా వారి మనస్సు బాధ పెట్టడంకంటే ఏముంటుంది?

ఇలాటి రౌడీలు మాటలకీ చెప్పు దెబ్బలకీ మారతారా?

అంతకంటే, నేనే జాగ్రత్తపడితే పోదూ?

వారు లేనప్పుడు పనిపిల్లని తోడుంచుకునేదాన్ని. నానుంచి ఏ రెస్పాన్సూ లేకపోయినా వాడు వాడిప్రయత్నాలు విరమించ లేదు.

ఆ దుష్టుడి కంట పడవలసి వస్తుందేమో అని గేటు దగ్గరకు వెళ్ళడమే మానుకున్నాను— ఆ సమయానికి ఏదో పనిలో మునిగినట్లు నటిస్తూ.

ఇల్లు మార్చేస్తే యీ పోరు తప్పుతుందనుకున్నాను.

కాని—విశాఖపట్నంలో మధ్య తర



గతి మనుషులకు కాస్త సదుపాయంగా ఉండే ఇల్లు దొరకడం గగనమే.అదీకాక-ఇటువంటి పోకిరీవాళ్లు మరోచోట ఉండరని మాత్రం నమ్మక మేమిటి?

నా ఆలోచనలు ఒక రూపం దాల్చకుండానే కాలం గడచిపోతూంది.

నేను—గర్భవతి నయ్యాను.

వారు నన్ను విడిచి ఉండలేనన్నారు. అమ్మనే అక్కడికి పిలిపించుకున్నాను.

"బిందూ! వారికి నేనంటే ఎంత ప్రేమో తెలుసా?" వెక్కి వెక్కి ఏడవసాగింది విమల. పాత జ్ఞాపకాలు మెదిలాయి కాబోలు హృదయంలో.

నా ప్రసవ వేదనను—భరించలేక పోయారు.

మంత్రసాని—వారిని నా గదిలోకి తీసుకు వచ్చింది బాబుని చూపడానికి.

నాకెంతో గర్వంగా ఉంది. అనుభవించిన యాతన అంతలోనే మరచిపోయాను. వారికి—సంతానా న్నివ్వగలిగాను. ఏదో తృప్తి .గర్వం

"క్షమించు విమలా!"

వారి కళ్ళలోకి చూశాను. వాటి నిండా నీళ్ళు!

"నేను దుర్మార్గుణ్ని. రాక్షసుణ్ని. నువ్వు ఎంత హింసపడ్డావు! నా మూలంగానే కదూ? నన్ను మన్నించు.... ఇంకెప్పుడూ...."

చిరునవ్వు నవ్వాను—"ఇది-ప్రకృతి. ఇప్పుడు నాకెంత హాయిగా కొత్తగా ఉందో తెలుసా? అమ్మని కావడం ఎంత ఆనందంగా ఉందో ఎలా చెప్పను? బాబుని చూడండి. అన్నీ మీ పోలికలే."

"నాకు వాడిమీద చాలా కోపంగా ఉంది. నిన్నెంత బాధపెట్టాడు!"

"ఇప్పు డలాగే అనిపించినా—వాడు కొంచెం పెరిగి—నాన్నా అని పిలిచేసరికి మీ కోపం అంతా పటాపంచలయి—అదంతా వాడి మీద ప్రేమ అయిపోతుంది."

"అయిందేదో అయింది. ఇక మాత్రం మనకి పిల్లలొద్దు. నేను ఆపరేషన్ చేయించుకుంటాను."

"అవన్నీ తరవాత ఆలోచించుకుందాం. ఒక్కసారి బాబుని...."

వారు వంగి ముద్దుపెట్టుకున్నారు. బాబుని కాదు.

మగవాళ్ళు చాలా గాఢంగా అమాయకంగా ప్రేమించగలరు. ప్రేమ విషయంలో స్త్రీ మగవాడిముందు తీసికట్టే ఏమో!

నేను మనుషుల్లో పడ్డాను.


బాబు నెత్తుకోగానే ఏదో ధైర్యం వచ్చేది. రక్షణ లభించినట్లనిపించేది. నిజానికి వాడికి రక్షణనిచ్చే బాధ్యత నాది. కాని, ఆ బాధ్యతను వహించడంవల్లనే కాబోలు నేను రక్షణ పొందుతున్న భావనే కలిగేది.

మునుపటి భయం నాలో లేదు.

బాబునెత్తుకుని ధైర్యంగా రోడ్డుమీదకి వచ్చి వారికి వీడ్కోలు చెప్పించే దాన్ని. బాబుకి మూడో నెల కాగానే అమ్మ వెళ్ళిపోయింది.

మృగం వేసే వెకిలి చేష్టలు తగ్గాయి. నేను ఊపిరి పీల్చుకున్నాను హాయిగా.

ఆ రాక్షసుడు కూడా ఓ స్త్రీకి పుట్టిన




ప్రంపి విషాద కావ్యంలో నాయకుడిలా వున్నాడు. బట్టలూ అవీకూడా అంత మాత్రంగానే వున్నాయి కానీ అతని చేతిలో శ్రీకృష్ణుడికి చక్రంలా బి.ఇ. డిగ్రీ చూచి చలమయ్య గతుక్కు మన్నాడు పైగా అది ఫస్ట్‌క్లాస్ డిగ్రీ...

తన క్లాస్‌మేట్ విశ్వనాధం పుస్తకాల పురుగు విశ్వనాధం ఒక్క గుద్దు గుద్దితే నేల కరుచుకున్నవాడు తన దెబ్బలు మర్చిపోయి వుంటాడనుకున్నాడు తప్ప అంతకన్నా జీవితంలో విశ్వనాధం ఎక్కువ దెబ్బలు తినివుంటాడని వూహించలేక పోయాడు...

"మా మావ యిట్టాంటి రికమెండేషన్లు చేయమంటుంటాడు. ఫ్రెష్ కేండిడేట్స్‌కి వుద్యోగాలు యివ్వరు మా ఫ్యాక్టరీలో" అన్నాడు చలమయ్య విశ్వనాధాన్ని చూసి.

"చూడండి - నేను నిరుద్యోగిగా రెండేళ్ళబట్టి వుంటున్నాను - యిక లాభం లేదు....చావాలి అంతే....మీద్వారా చెబితే పద్మనాభంగారు వింటారని..."

చలమయ్య ఏదో ఆలోచిస్తున్నాడు. అతని ఆలోచనా సముద్రంలో అందమైన అలలు వూయలలు వూగుతున్నాయి...అతని మస్తిష్కపు పంజరంలో నిదురలేచిన వూహల రామచిలుక, కొత్త పాటలు వినిపిస్తోంది...

"విశ్వనాధం.. నేనురా..చలమయ్యని.. నీ క్లాస్‌మేట్‌ని. కంకిపాడులో మనిద్దరం కలిసి చదివాం కాదరా, నాయాల" అన్నాడు చలమయ్య ఓ గుద్దుగుద్ది...

విశ్వనాధం కుచేలుడి మాదిరి చలమయ్యని చూస్తూ వుండిపోయాడు....

"పార్వతి . యిటురా, మా వూరి కరణంగారబ్బాయి వచ్చాడు" కేక

ట్టాడు ...

పార్వతి వచ్చింది

"కంకిపాడులో మేం యిద్దరం కలిసి సివాం. యితగాడు బి.ఇ." అంటూ రిచయం చేశాడు పార్వతికి విశ్వ థాన్ని.

పార్వతి విశ్వనాథానికి నమస్కారం సి చలమయ్య కళ్లల్లోకి సూటిగా గాసింది ..గుచ్చి గుచ్చి చూసింది

"కిందామీదాపడి డిప్లొమాకి చదువు ంండా...యీ నెల్లో పరీక్షలు వున్నాయి... తర్వాత బి.ఇ. చెయ్యాలని వుంది కపోతే ఆఫీసరు పోస్టుకి కాకుండా కేతా."

పార్వతి లోపలికి వెళ్లింది

"అలానా" అన్నాడు విశ్వనాథం.

"నీకు మా ఫ్యాక్టరీలో నేను రికమెం డేషన్ చేసి టెంపరరీ వుద్యోగం యిప్పిస్తా... కానీ ఓ షరతు "

"యేమిటీ" అన్నాడు విశ్వనాథం .

"మనకి చదువు అంతగా పట్టదు. పాస్ అవడం కూడా కష్టమే "

"అయితే "

"యిప్పుడు చాలామంది చేస్తున్న పనే... డబ్బిచ్చి పరీక్షలు పాసవడం లేకపోతే డమ్మీ కేండిడేట్ని పంపి పరీక్షలు రాయించడం . ."

విశ్వనాథం ఆశ్చర్యంగా వింటు న్నాడు.

"నీకేం భయంలేదు.... నీ మీదికి రాకుండా నే చూస్తా .నన్ను యెట్టాగో అట్టా బి.ఇ. చెయ్యి . క్లాస్ అఖ్కర లేదు. పాస్ మార్కులు వచ్చేటట్టు నా పేరనపోయి ఆ పరీక్షలు కాస్తా రాసి పెట్టు...నీకు వుద్యోగం చూపించే పూచీ నాది..."

అందులో వుండే తిరకాసుని-న్యాయా న్యాయాల్ని యిబ్బందుల్ని ఆలోచిస్తు న్నాడు విశ్వనాథం...

"భయపడమాకు . . నాకో దారి చూపించు. నీకో వుద్యోగం నేను చూపిస్తా..."చలమయ్య నొక్కి నొక్కి చెప్తున్నాడు...

వెయ్యి రూపాయలు సంపాదించి పెట్టే వుద్యోగానికి నీళ్లు రావడమే కాకుండా పరువూ మర్యాదా పట్టపగలే దోపిడీ కావడం అబ్బ...పదేళ్లు సాగిన పుక్రమహాదశ యేమయ్యింది...

చలమయ్యకి యేం చెయ్యాలో తోచ కుండా వుంది...మనసంతా కుమ్మరి పురు గులు దొలుస్తోన్నట్టుగా వుంది...దొంగ డిగ్రీలు సంపాదించి ప్రభుత్వ వుద్యో గాల్లో పాతుకుపోయిన ప్రబుద్ధుల్ని గవర్నమెంటు పిలక పుచ్చుకుని బయట లాగే కార్యక్రమం చేపట్టింది.

ఎన్నడూ వూహించనిది. ఎవరూ అను కోనిది. జరుగుతోంది.

ఎవరో రిటైర్డ్ జడ్జికుర్చీలో కూర్చుని రక రకాల ప్రశ్నలు వేస్తున్నాడు.

స్ట్రక్చరల్ యింజనీరింగ్‌లో హైడ్రా లిక్స్‌లో కొన్ని ప్రశ్నలు వేశాడు— చలమయ్యని.

చలమయ్యకి తెలుస్తూనే వుంది— తను సరియైన సమాధానం చెప్పలేక పోతున్నానని.

"స్వామీ . .నువ్వు ఫలానా సంవ త్సరం నైట్ కాలేజీలో చదివానంటు

న్నావు కదా  నీ డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్ పేరు చెప్పు  "

"మర్చిపోయాను  "

చలమయ్యకి ఓ నోట్స్‌బుక్ యిచ్చి పది వాక్యాలు వ్రాయమన్నారు. చలమయ్య వ్రాశాడు.

అక్కడేవున్న చలమయ్య ఆన్సర్ పేపర్స్ బయటకు తీసి అన్నాడు.

"చలమయ్యగారూ. ఇది మీ హేండ్ రైటింగేనా" అని.

"ఊహూ  "

"అయితే తమరు స్వంతంగా పరీక్షలు వ్రాయలేదన్నమాట. నిజం చెప్పండి."

చలమయ్య తల వంచుకున్నాడు.

"చెప్పు ....నీ స్నేహితుణ్ని ఎవర్నో పంపి పరీక్ష వ్రాయించావు, కదూ  "

అవును అనాలా లేక కాదు అనాలా

చలమయ్యకి చమటలు పట్టాయి. "కాదు ..కాదు" అంటూ మూలిగాడు.

అంతా కల  కళ్ళు తెరిచి చూశాడు. కాళ్ళుమీద వేసి చేతులు మెడమీదవేసి బల్లిలా కరుచుకు పడుకున్న పార్వతి కన్పించింది.

"చూడు, నిన్నే  "

"ఊ  "

"లే...."

"మీకేం పనిలా, నాకు నిద్రగా వుంది."

"అది కాదు యూనివర్సిటీవాళ్ళు ఐదారేళ్ళమధ్య పాసయిన వాళ్ళ జాతకాలు లాగుతుండారంట."

"ఏంటీ నాగేది" అంది.

"అదేనే ...నాయాలా  "

"నీ కెందుకంట భయం. లాక్కోమను . పీక్కోమను ఆళ్ళనే" అంది పార్వతి విసుగ్గా.

చలమయ్యకి మాత్రం నిద్ర పట్టలేదు. అతనికి విశ్వనాథం గుర్తొస్తున్నాడు. ఉద్యోగం ఇప్పిస్తానని మాయజేసి అతని చేత—తన పరీక్షలు వ్రాయించుకున్న గతం మెదడులో కదుల్తోంది.

ఉద్యోగం దొరుకుతుందన్న ఆశతో, ఆకలి బాధకి, సంసారపు బరువుకి లొంగిపోయి—యూనివర్సిటీకి వెళ్ళి తన పేర పరీక్షలు రాసిన విశ్వనాథం రూపం కళ్ళ ముందు కదుల్తోంది.

తనని "చలమయ్య బి. ఇ.," చేసిన విశ్వనాథం కళ్ళలో వుద్యోగపు ఆకలిని తను తీర్చాడా లేదు .యేం చేశాడు.

మెత్తగా సుతిమెత్తగా "విశ్వనాథం మళ్ళా కన్పడు. మా పెద్ద ఆఫీసరు ట్రాన్స్‌ఫరయిపోయిండు. ఓ యేడాదిలో నేను ఆఫీసరు నవుతాను. నీకేటి, మనూరాళ్ళందరికి యీ ఫ్యాక్టరీలో వుద్యోగాలేయించేస్తా" అని మాత్రం అన్నాడు. కాదు—బొంకాడు కాదు, కాదు, దగా చేశాడు.

పాపం విశ్వనాథం. వెర్రిమాలోకపు గొర్రిమాలోకపు విశ్వనాథం, మారు మాట్లాడకుండా "అలానా, తప్పకుండా ట్రయి చేయి .మర్చిపోకు నువ్వే నాకు దిక్కు" అన్నట్టు చూసి నిరాశ మూట గట్టుకుని వెళ్ళిపోయాడు.

తను ఆఫీసరు అవడంమాట అటుంచి —ముందు వుద్యోగం పోతుంది— నిజంగా యెంక్వయిరీ అంటూ జరిగితే.

చలమయ్యకి భయం వేసింది. భయంతో చమటలు పట్టాయి. అందుకే పార్వతిని నిద్ర లేపి అంతా చెప్పేశాడు.

పార్వతికి ఆ మగత నిద్రలో సగం అర్థం అయింది. సగం కాలేదు.

"ఓరి నీ జిమ్మడా యెంతపని చేశావు" అనేసింది.

"అవునే ..మరో దారి కనబడలా— యేమవుద్దంటావు" బెరుగ్గా అడిగాడు.

"ఆ—నీ కంగారుగాని ఆళ్ల ఇవన్నీ తిరగదోడతారా—అయినా నీలాంటోళ్ళు శానామంది వుండుంటారులే. భయపడ మాకు. మా నాన్నకి వుత్తరం రాసి పడేయి, ఆయనే చూసుకుంటాడు" అంది జమాజెట్టీలా పార్వతి.

తనలాంటివాళ్ళు — తనకన్నా పెద్ద పెద్ద తప్పులు చేసినవాళ్ళూ లెక్కకు మించి వుండాలని వుంటారనీ వూహించు కున్న తర్వాత గానీ చలమయ్యకి నిద్ర పట్టలేదు. అతనికి నిద్ర పట్టిందంటే అతని వూహ సరి అయినదే అయి వుండాలి, మరి:

---

# 'నేను'

అందని ఆకాశంలో మీరు
తారకలై మిరుమిట్లు గొల్పుతున్నప్పుడు
నే నొక్కడనే రుద్రభూమిలో
కాలిన కంకాళాల శలాకలను
ప్రేలిన కపాలాల శకలాలను ఏరుకుంటున్నాను.

అందిన జీవన సుధాకలశాన్ని మీరు
తలొక్కసారి పంచుకుని
తనివి తీరా త్రాగుతున్నప్పుడు
వెక్కి వెక్కి విలపిస్తున్న
భూమాత చేలాంచలాలలో ఇంకిపోతున్న
కన్నీటి బొట్లను పిండుతున్నాను నేను.

కోటి కిన్నెరలు మీటుకుంటూ మీరు
ఖుషీగా పాడుకొంటున్నప్పుడు
దిగ్భిత్తికలు ప్రతిధ్వనించే
ఆర్తగీతుల అపశ్రుతులను
రికార్డు చేసుకొంటున్నాను నేను. —సీరపాణి